అన్నది.

మళ్ళీ నవ్వాను.

'నీ వుత్తరాల ద్వారా నీ హృదయం చాల అందమయిందని తెలుసుకున్నాను కాని యిప్పుడు నీ అందంముందు నీ హృదయం అంత అందంగా కనిపించటం లేదు మిస్ నెల్సన్!'

ఆమె నవ్వింది — 'యు సిల్లీ!' అన్నది—

ఆమెతో ఎన్నో మాట్లాడా లను కున్నాను. ఎన్నో విషయాల గురించి చాల సరదాగా చెబుదా మనుకున్నాను. రెండు సంవత్సరాల కలం స్నేహం మమ్మల్ని చాల దగ్గర చేసింది. ఒక్కసారిగా, ఆమెను కలుసుకోగానే, ఏమీ మాట్లాడలేక పోయాను. ఒక్క మాటా నోరుదాటి రాలేదు — మెల్లగా డ్రయివ్ చేస్తూ క్రీగంట ఆమెనే గమనిస్తున్నాను.

ఆమెకూడా ఏదో మాట్లాడా లని ప్రయత్నం చేస్తున్నది — బహుశా ఆమె కూడా నా స్థితిలోనే వుందేమో—

హఠాత్తుగా అన్నది 'రావ్! నీవుత్తరాల ద్వారా నాకు చాల సన్నిహిత మయావు—నిజం చెప్పాలంటే నువ్వొక్కడివే నాకు ఆప్త మిత్రుడివి — రాబర్ట్ విషయం వేరనుకో, అతను త్వరలో నా భర్త కాబోతున్నాడు—ఇంత ఆప్తమిత్రుడివి ఒక్కసారిగా కనపడగానే — ఎన్నో చెబుదామనుకున్న నేను—ఏమీ మాట్లాడ లేక పోతున్నాను!'

చిన్నగా నవ్వాను — 'అంతే జూలీ — సరిగ్గా నా పరిస్థితీ అంతే—'

ఆమె చిన్నగా నవ్వి కిటికీలోనించి హైదరాబాద్ నగరంలోని మనుషుల్నూ, ప్రకృతినీ చూస్తున్నది. బేగంపేట ఎయిర్ పోర్ట్ — వూరికి చాలదూరం అయినా నెమ్మదిగా, తాపీగా కారు నడుపు తున్నాను—

జూలీ అన్నది 'నా అదృష్టం బాగుండి నిన్ను చూడగలిగాను రావ్! మా సోషల్ అండ్ కల్చరల్ డెలిగేషన్ ఆఫ్ అమెరికా బొంబాయిలో సరిగ్గా నాలుగురోజులు మాత్రమే వుంటారు — అక్కడనుంచీ టోక్యో వెళ్లాలి—నేను నీ కోసమని పర్మిషన్ తీసుకొని రెండురోజులు సెలవుతో యిక్కడికి వచ్చాను — యిక్కడ సరిగ్గ రెండురోజులు మాత్రమే వుంటాను—'

'థేంక్స్ జూలీ— నువ్వు మా తెలుగు దేశం చూస్తానని, చూడాలని వున్నదని ఎన్నోసార్లు వ్రాయటంవల్ల— నిన్నిక్కడికే రమ్మన్నాను. లేకపోతే నేనే బొంబాయి వచ్చి మిమ్మల్ని జాయిన్ అయేవాడిని— నీకు మాదేశం మొత్తం చూపించే వాడిని—'

నా మాటకు అడ్డువస్తూ అన్నది జూలీ — 'ముందు మీ తెలుగుదేశం చూపించు రావ్—నీ వుత్తరాలవల్లా, నేను చదివిన పుస్తకాలవల్లా— మీ భారతదేశం యొక్క సంస్కృతి, ఔన్నత్యం, స్త్రీలకు యిచ్చే గౌరవం, విశిష్టత అన్నీ తెలుసు కున్నాను. మీ తెలుగువారి ఆదర్శం, సంస్కారం గురించీ విన్నాను. నాకు మొదటినుంచీ, మీ భారతదేశం అంటే అమితమైన ఆకర్షణ వుంది. మీకు అమోఘమైన చరిత్ర వుంది—గొప్ప సంస్కృతి, సంప్రదాయం వున్నాయి — మీ యితిహాసాలగురించీ చదివాను. గ్రీకు, లాటిన్‌లకన్నా అద్భుతమైన మీ భాష సంస్కృతం, మా దేశంలోకూడా యిష్టపడినవారికి నేర్పుతున్నారు. శాంతికీ, సౌభాగ్యానికీ పుట్టిల్లు మీ దేశం — మహాత్మాగాంధి, గౌతమ బుద్ధుడు, అశోకుడు మొదలైన శాంతికాముకుల గురించీ, పుణ్యపురుషుల గురించీ అంతా విన్నాను. వారంటే నాకు అమితమైన గౌరవం — అటువంటి అవతార పురుషులు జన్మించిన పవిత్రభూమిని — ప్రాచీన సంప్రదాయాలకు, విశిష్టతకు, సంస్కృతికీ చిహ్నమైన మీ భారతదేశం యిన్నాళ్లకి చూడగలుగుతున్నాను. రాబర్ట్ నేను యిక్కడికి వస్తుంటే ఏమన్నాడో తెలుసా — నేను భారతదేశం చూస్తున్నందుకు అతనికి ఈర్ష్యగా వుందట—అతనికీ మీ దేశం అంటే గొప్ప అభిప్రాయం వుంది. మీ దేశం ఆడవారి దుస్తులు, ఆచారాలు అంటే అతనికి తగనియిష్టం. నిన్ను కను క్కుని—అన్నీ తెలుసుకుని రమ్మన్నాడు— లేకపోతే నన్ను పెళ్లిచేసుకోను అని కూడా అన్నాడు!'

'జూలీ—నిన్ను నూటికి నూరుపాళ్లు —భారత స్త్రీలాగా, శుద్ధ తెలుగు ఆడపడుచుగా మార్చి అమెరికా పంపిస్తాను—సరేనా—సరాసరి వెళ్లి రాబర్ట్ కౌగిలిలో వాలుదువు గాని...'

ఆమె నవ్వింది.

అశోక్‌నగర్‌లోని నా యింటి ముందు కారు ఆపాను.

'యింత చక్కటి భవంతికీ—యింత పెద్ద యింటికీ — నువ్వొక్కడివేనా!' అన్నది ఆమె.

'నేను ఒక్కడినే—నాకు ఎవ్వరూ లేరు జూలీ—అమితంగా స్నేహం సంపాదించిన నువ్వు తప్ప నాకు ఎవరూ లేరు!' అన్నాను. నా కళ్లల్లో నీళ్లు తిరగటం చూసి, ఆమె నా భుజంమీద చేయి వేసింది—

'రావ్! ఎవరూ లేకపోయినా నీకు మంచి హృదయం వుంది. అదే చాలు నీకు—అయినా నేనుండగా నీకు ఎవరూ లేరనే బాధ ఎందుకు...' అన్నది లాలిస్తూ.

సూట్‌కేస్‌లో నించి కెమెరా కమ్ రేడియోగ్రామ్ తీసి నాచేతికి అందించింది —దానిమీద 'శాంతి సౌభాగ్యాలకీ, సంస్కృతి సంప్రదాయాలకీ నిలయమైన భారతదేశపు ముద్దుబిడ్డడు—నా మిత్రుడు రావ్‌కి—

మిస్ జూలీ నెల్సన్'

అని రాసి వుంది.

ఆమెవేపు దీక్షగా చూసి—'థాంక్యూ జూలీ థాంక్యూ!' అన్నాను.

ఆమెకు మేడమీది గది కేటాయించాను. లోపలకు వెళ్లింది.

ఒక గంటలో ఆమె తయారయి వచ్చింది. ఆమె వేషధారణ చూసి ఆశ్చర్య పోయాను. లేత ఆకుపచ్చరంగు షిఫాన్ చీర కట్టింది. అదే రంగు జాకెట్ వేసింది—కాళ్లకి మామూలు చెప్పులు తొడుక్కున్నది. పెదవులకు లిప్‌స్టిక్ కూడా వేయలేదు. ఎర్రని జుట్టును దువ్వి కొప్పు చుట్టి రిబ్బన్ కట్టింది. కన్నార్పకుండా చూశాను.

ఆమె నవ్వింది. 'రావ్—బొంబాయిలో భారత స్త్రీ నయాను—యిక నీ సహాయం వల్ల ఆంధ్రుల ఆడపడుచు నవాలి!' అన్నది—

పైకి నవ్వినా, నేను వేసుకున్న సూటూ, బూటూ ఒకసారి చూసుకున్నా

పిస్తుపేడ్డాను—

కారుని హిమయత్‌నగర్ వేపు తిప్పి—అక్కడనుంచి నాంపల్లి స్టేషన్‌మీదుగా ఆబిడ్స్ తీసుకువెళ్లాను. శ్రీ ఏసెస్ బార్ ముందు కారు ఆపబోయాను.

జూలీ అన్నది — 'రావ్—ఇదేమిటి యిక్కడ ఆపావు!'

చిన్నగా నవ్వి, చెయ్యి చూపించి, గుటక వేశాను.

ఆమె మెల్లగా అన్నది 'రావ్—నేను అమెరికన్ యువతినయినా త్రాగటం అలవాటు లేదంటే నువ్వు ఆశ్చర్యపడతావ్—ఆఖరికి రాబర్ట్ కూడా నావల్నే త్రాగటం మానేశాడు. మా దేశంలో అది తప్పు కాదు—పైగా చలిదేశం కనుక అవసరం కూడా — అయినా నాకిష్టం లేదు. యింకేదయినా మీ హోటల్‌కు తీసుకువెళ్లి, మీ భోజనం, మీ ఫలహారాలు పెట్టించు!'—

నేను ఆశ్చర్యంలో నుంచి తేరుకుంటూ కారుని ముందుకు నడిపాను.

'మా దేశం అన్నివిషయాల్లోనూ ముందంజ వేసింది—ప్రపంచంలోనే అగ్రదేశం అయింది. కాని మాదేశంలో శాంతి భద్రతలు లేవు. మీలా మేము నిశ్చింతగా వుండటంలేదు. కన్నకొడుకు తండ్రిని కాల్చటానికి వెనుదీయడు— పైగా అది 'ఎడ్వెంచర్' అంటాడు. ఆడామగా నైట్‌క్లబ్బుల్లోచేరి, నగ్ననృత్యాలను ఆనందిస్తారు—పైగా అది 'ఎంటర్‌టెయిన్‌మెంటు' అంటారు. పెళ్లికాని ఆడపిల్లలు ఏకొద్దిమందో తప్ప మానం కోల్పోనివారు అంటూ వుండరు — పైగా అది 'ఎక్స్‌పీరియన్స్' అంటారు— అంతేకాదు రావ్—మోరల్‌గా మాదేశం బాగా వెనకపడింది. అలాకాక చక్కటి కళాసంపత్తితో అలరారే దేశం మీది. మీదేశంలో స్త్రీకి వున్న పవిత్రత, గౌరవం మాదేశంలోలేవు. ప్రతివాడూ ఆడదాన్ని, కామదృష్టితోనే చూస్తాడక్కడ—'ఆమె ఆగింది.

'నువ్విలా మీదేశంగురించి చెడ్డగా చెప్పుకోవటం ఏమీ బాగాలేదు...'

నామాటకు అడ్డువస్తూ అన్నదామె—'లేదు రావ్—నాకు మొదటినుంచీ నిజాన్ని నిర్మొహమాటంగా చెప్పే అలవాటువుంది. మీదేశంలోలా మాకు ఆప్యాయత- అనురాగం, మమతా, మానవతా అంత ఎక్కువగా లేవు. అంతా వ్యాపారసరళిలో జరుగుతుంది. ఒకస్త్రీ, ఒకపురుషుడూ ప్రేమించే పెళ్లిచేసుకుంటున్నారు వారి పెళ్లి వేదిక మీద వెలిగించిన కొవ్వొత్తి ఆరకముందే విడాకులు యిస్తున్నారు. యిక ప్రేమ ఎక్కడ — యిలాగే అన్నివిషయాలూను. యివేవీ నాకు నచ్చవు — అందుకనే రాబర్ట్‌ను నాకు కావలసిన విధంగా తీర్చిదిద్దుకున్నాను—మీ దేశంలోని పద్ధతులు నాకు నచ్చాయి—అవే మేము పాటిస్తాము కూడా...' కాసేపాగి మళ్లీ అన్నది 'రావ్ నా మాటలవల్ల మాదేశాన్ని మరీ చులకనగా అంచనా వేయకు— మా దేశంలోనూ శాంతికాముకులువున్నారు. చక్కగ కాపురాలు చేసుకుంటున్నవాళ్లూ వున్నారు. అనురాగం అందించి, ఆప్యాయత చిందించే వాళ్లూవున్నారు— కాని దేశం క్రమంగా మారిపోతున్నది. అంతా వ్యాపార సరళిలోకి మారిపోతున్నది—అదే నా బాధ!'

హోటల్‌ముందు కారు ఆపాను. ఎయిర్ కండిషన్డ్ ఫామిలీరూంలోకి వెళ్లాము—యిడ్లీ, దోశా తిని ఆమె తన కృతజ్ఞత చెప్పింది.

నవ్వుకుంటూ కారు ఎక్కాం. నెమ్మదిగా ట్యాంక్‌బండ్‌మీదకు పోనిచ్చాను. హుస్సేన్‌సాగర్‌మీది చల్లటిగాలి ప్రాణానికి హాయిగావుంది. ఆమె చేతిలోని కెమెరాతో యధావిధిగా ఫోటోలు తీస్తున్నది—కారుని సికింద్రాబాద్ సరోజినీదేవి రోడ్‌లోకి తిప్పాను.

ఎదురుగా పెద్దగుంపు—పెద్దగా అరుస్తున్నారు—చేతిలో కర్రలు—

'ఏమిటది రావ్!' అడిగింది జూలీ గాభరాగా—

నేనేమీ మాట్లాడలేదు—

'జై తెలంగాణా! ఆంధ్రా డౌన్‌డౌన్!' అరుస్తున్నారు జనం. కనుమూసేంతలో పక్కనేవున్న షాపు అద్దాల షోకేసులు ఫెళాఫెళా అన్నాయి.

'ఏమిటిది రావ్!' అన్నది జూలీ విభ్రాంతితో—

మెల్లగా వచ్చింది నా గొంతులోంచి మాట 'తెలంగాణా ఆందోళన'—

'అంటే'

'అంటే మా తెలుగుతల్లి శరీరాన్ని ముక్కలుగా కోయటానికి చేసే కసాయి ప్రయత్నం!' కసిగా అన్నాను—

'మరి నువ్వూ తెలంగాణా వాడివేనా!' అడిగింది—అమాయకంగా.

'అవును—కాదు—తెలంగాణా ప్రాంతానికి చెందినవాడినే—కాని తెలుగువాడిని—' దృఢంగా అన్నాను.

ఆమెకేమీ అర్థం కాలేదు—కళ్లు టపటప లాడించింది.

నేనూ యికఏమీ మాట్లాడలేదు—

కారుకి సడన్‌బ్రేకు వేశాను. ఎప్పుడు అంటించారో కాని, ఎదురుగావచ్చే సిటీ

ఇది మీకు తెలుసా?

## తీపి

తెలకపిండి, బెల్లం కొంచెంగా రోజూ వాడొచ్చు. వాటిలో పిల్లలకి కావలసిన రక్షక పోషక పదార్థాలూ, పిండి పదార్థాలూ ఉంటాయి

వేరుసెనగ ముద్దలైనవి తరుచుగా వాడాలి.

ఎప్పుడూ పంచదార కాకుండా తాటిబెల్లం, అచ్చుబెల్లం కూడా తరుచు వాడాలి.

ఉత్సాహానికి, ఉత్తేజానికి కొంచెం తేనె వాడాలి. పంచదారకి బదులు పాలలో తేనె వాడవచ్చు.

పిల్లలకీ, పెద్దలకీ కూడా ఎక్కువ తీపి వాడడం మంచిది కాదు.

భోజనానికి ముందు తీపి పెట్టకూడదు.

భోజన సమయంలో తీపి—ఎప్పుడూ పండు తినడానికి ముందు తినాలి.

—కె. రా.

బస్ కాలిపోతున్నది.

జూలీ వింతగా చూస్తున్నది.

'థన్! థన్!' నాకారు బానెట్‌కి రెండు పెద్దసైజు రాళ్ళు కొట్టుకున్నయ్—

'తెలంగాణా వర్ధిల్లాలి!' నినాదాలు. తక్షణ కర్తవ్యం అర్థమయింది— రివర్స్ గేర్‌వేసి కారుని స్పరున బాక్‌చేశాను— బ్రేక్‌వేసి, గేరుమార్చి—వేగంగా ముందుకు దూకించాను. ట్యాంక్‌బండ్ దాటేదాకా, గుండె కొట్టుకుంటూనే వుంది.

తర్వాత కొంచెం తెప్పరిల్లి—జూలీ వేపు చూశాను—ఆమె ఏదో చూడరాని విషయం చూసినట్టుగా యింకా సంభ్రమంలోనే వుంది. నేను చూడటం గమనించి నావేపు తిరిగింది—ఆమెచూపులో ఏదోబాధ కనపడుతూనే వుంది. బహుశా గాంధీ, బుద్ధుడు, అహింసా అనుకుంటున్నదేమొ మనసులో—ఆమె ముఖం చూడటానికి సిగ్గువేసింది—తల వంచుకున్నాను—ఆమె ఏమడుగుతుందో అని మనసులో భయంగానే వుంది—కాని ఆమె నిర్లిప్తంగా వూరుకుంది.

నిశ్శబ్దాన్ని భరించలేక నెమ్మదిగా 'ఏదన్నా సినిమాకి వెడదామా జూలీ—' అన్నాను—

'నో— ఏదయినా డాన్స్ ప్రోగ్రాంకి వెడదాం—మీ కూచిపూడి, భరతనాట్యం నేను చూశాను. ఆమెపేరు గుర్తులేదు

# నలుపు-తెలుపు

చాలా బాగాచేసింది. మా దేశంలో ఆమెను బాగా మెచ్చుకున్నారు కూడా— ఆవిడ పేరేమిటి?' అన్నది.

'బాలసరస్వతి...' భరతనాట్యం సంగతి నాకు తెలుసు. మరి అమెరికాలో కూచిపూడి నృత్యం చేసిందెవరు? యామినీ కృష్ణమూర్తా—యింద్రాణి రహమానా—గుర్తురాలేదు. యింకా నయం బయట పడ్డాను కాదు.

ఆమె తల వూపింది, గుర్తు వచ్చినట్టుగా. రవీంద్రభారతి దగ్గర ఆపాను కారు. అక్కడ ఏదో మీటింగ్ జరుగుతున్నది. అయిదారు తెల్లటోపీలు కనపడ్డయ్—

'జూలీ—యివాళ డాన్స్ డ్రామా ప్రోగ్రాంస్ ఏమీ లేవిక్కడ — సినిమాకే పోదాం!' అన్నాను.

'అరె—యివాళిక్కడ ప్రోగ్రాంస్ ఏమీ లేవా—పోనీ యింకో థియేటర్‌కి వెడదాం!' అన్నది.

'మెల్లగా అన్నాను 'మీ దేశంలోలా మాకు డాన్స్, డ్రామాలకు థియేటర్లు ఎక్కువ లేవు — అందుకనే ప్రోగ్రాంస్ తక్కువ. అంతేకాదు—ఏడాన్స్ ప్రోగ్రాం కూడా సామాన్య మధ్యతరగతివారికి అందుబాటులో వుండదు. టిక్కెట్టు వెల చాల ఎక్కువగా వుంటుంది— నువ్వు చెబితే నమ్మవేమొ— మా ఆంధ్రా సాంప్రదాయ ప్రసిద్ధమైన కూచిపూడి నృత్యాన్ని ఆంధ్రదేశపువాళ్ళు నూటికి పదిమంది కూడా చూసి వుండరని గట్టిగా చెప్పగలను — యిక డ్రామాలకి యిక్కడ ఆదరం లేదు—'

కారుని వెనక్కి తిప్పి 'ఏ సినిమాకి వెడదాం!' అన్నాను.

ఆమె నిట్టూర్చి— 'తెలుగు సినిమాకి వెడదాం!' అన్నది.

ఈసారి నిట్టూర్చటం నా వంతయింది. ఎందుకంటే జూలీలాటి స్త్రీతో చూడతగ్గ తెలుగు సినిమా ఏదీ ఆ వూళ్ళో ఆడటం లేదు. చివరికి వున్న వాటిల్లో మంచి థియేటర్‌కి వెళ్ళాం— సినిమా ప్రారంభమయాక టైటిల్ చూసి వులిక్కిపడ్డాను.

ఒక అరగంట చూసేసరికే విసుగు పుట్టింది. ఒక జానపద చిత్ర నిర్మాత—తీసిన అసభ్యకరమైన చిత్ర రాజమది—

'మీ చిత్రాల్లో యింత సెక్స్ వుందేమిటి!' అన్నది జూలీ సాలోచనగా—

'మన్నించిన భారత స్త్రీ రూపం —ఈనాడు వచ్చే చాల తెలుగు సినిమాలలో కనపడదు జూలీ—మా నటీమణులకు చాలమందికి నటనకన్నా అందంకన్నా— అంగప్రదర్శనే ఎక్కువ — నిర్మాతలకూ అదే మక్కువ— మరి ప్రేక్షకుల సంగతే తెలీటం లేదు—' అన్నాను.


సగం సినిమా అయేసరికి నావేగాక, ఆమెకీ వెగటు పుట్టింది. 'రావ్—మనం వెళ్ళిపోదాంలే'—అన్నది.

నేనూ లేచాను 'మీ హాలీవుడ్ సినిమాలు చాల నయం జూలీ—నాలుగైదు ముద్దులతో శృంగారం అయిపోతుంది. మా సినిమాల్లో కుస్తీ పట్లుపట్టి, దొర్లితే కాని శృంగారం అనిపించదు నిర్మాతలకి—మా నటీనటుల పర్సనాలిటీలు చూశావుగా...' అన్నాను.

ఆమె అదో రకంగా నవ్వింది.

హోటల్‌లో మూన్‌లైట్ డిన్నర్ ముగించి యింటికి వచ్చాం—

సినిమా చూస్తున్నప్పుడు ఒక పాటకి అర్థం అడిగింది జూలీ—చెప్పలేక సిగ్గుపడి నోరు మూసుకున్నాను. అందుకని—



మన పాటలు అన్నీ అటువంటివే కావని నిరూపించటానికి రికార్డ్ ప్లేయర్ మీద కొన్ని మంచిపాటలు వేశాను. ప్రతి పాటకీ అర్థం అడుగుతూ దీక్షగా విన్నది. కొన్ని త్యాగరాజ కీర్తనలు వినిపించాను. పరిశీలనగా వింది. జయదేవుని అష్టపది 'యారమితా వనమాలి' దగ్గర నుండి దేశభక్తి 'మధురానగరి సమీపంలో, మలయాయుత సమీరంలో' వరకు అన్నీ వినిపించాను.


'మీ పాటల్లో, ప్రక్కవాయిద్యాల మోత కన్నా, కంఠానికి రాగానికీ ఎక్కువ ప్రాముఖ్యం వుంది!' అన్నది మెచ్చుకుంటూ.

మరునాడు పొద్దున్నే ఆమెను మార్కెట్‌కి తీసుకువెళ్ళి చీరెలూ, మనసగ్గా కావలసినవి కొనిపించాను—నా ఫ్రెండ్ శైలజ సహాయంతో జాలి ఆంధ్రుల కట్టూ బొట్టూను, అలవాట్లనూ తెలుసుకున్నది — మధ్యాహ్నం దాకా షాప్‌లో చూపించదగినవి చూపించాను. తర్వాత కారులో బయల్దేరి మా ఊరు వెళ్ళి—సాయంకాలానికల్లా తిరిగి వచ్చాం— జాతి ఆ పల్లెటూరి వాతావరణాన్ని— ప్రకృతిని తన్మయత్వంతో తిలకించింది. లేగ దూడలతో ఆడుకున్నది. ఆమెకు అన్నివిధాలా నచ్చిపెట్టుంది మా ఊరు. కాని నేను ఏది జరగకూడదనుకున్నానో అదే జరిగింది. మురికి కూపాలలో మగ్గిపోతున్న వాళ్ళనూ—ఆకలితో కడుపులో కాళ్ళు పెట్టుకు కూర్చున్న పేద వాళ్ళనూ—యింకా యింకా ఎన్నో ఆమె చూడకుండా వుంటే బాగుండేది అనుకున్న వాటి నన్నింటినీ చూసింది. అంతేకాదు ఆ పల్లెటూళ్ళలో పడవుల కోసం జరిగే దొమ్మీలనూ చూసింది - అన్నిటికీ మించి భారతదేశంలో స్త్రీ స్వాతంత్ర్య పరిస్థితిలో వున్నదీ పరిశీలనగా చూసింది. ఇవన్నీ ఆమెకి ఎలా తెలిసినయి అని కాదు అడగవలసింది. ఆమె కుతూహలంగా అందర్నీ అడిగి తెలుసుకుంటున్నప్పుడు నోటమాట రాక నిలుచున్న నన్ను అనాలి.

ఆమె ఊహించుకున్న భారత స్త్రీరూపం చెదిరిపోయిందేమో—తిరుగు ప్రయాణంలో ముభావంగా వుంది.

ఆరోజు రాత్రే ఆమె, ట్రెయిన్లో

## అల్సేషియన్




జిల్లెళ్ళ సోమేటిరావు

రంగులరాట్నం

కుక్క తెగల్లో అల్సేషియను వాటి ప్రసిద్ధమైనది. జర్మనీలో గొర్రెల కాపరి కుక్కలని ఉన్నాయి. వాటిల్లో ఒక దాన్ని ప్రత్యేకంగా ఎన్నుకొని, స్ఫెఫనిట్జ్ అనే జర్మను వ్యక్తి అల్సేషియను తెగకి మూలకారకుడయ్యాడు. ఇంగ్లండులో దీన్ని తోడేలు కుక్క అని కూడా అంటారు. సగం తోడేలు లక్షణాలు దీనిలో కనబడతాయి. అయితే అల్సేషియను తెగ ఒక్కసారిగా రాలేదు. కొన్ని సంవత్సరాలపాటు ఈ శతాబ్దారంభంలో రకరకాల జర్మను గొర్రెల కాపరి కుక్కల లక్షణాలు కలిసి ఇది ఏర్పడింది. తురింజియను, స్వేబియను, వర్టెన్‌బర్గర్ రకాలనుండి వరుసగా వేగం లక్షణాల్ని, సహకని, ఇతర ముఖ్యలక్షణాల్ని అల్సేషియను సంతరించుకొంది. తెలుపు తప్ప మిగతా సాధారణ రంగులన్నీ అల్సేషియనులో కనబడతాయి.

మొదటి ప్రపంచ యుద్ధంలో ఈ తెగ చాల ఉపయోగపడింది. జర్మనీ నుండి మొదట ఇంగ్లండుకు చేరాయి. యుద్ధం రాగానే ఈ దిగుమతి ఆగింది. యుద్ధం అయిపోగానే ఇంగ్లండు నుంచి అమెరికా, కెనడా మొదలైన దేశాలకు వీటిని తీసికొనిపోయారు.

ఈనాటి వయసు మళ్ళినవారికి 'రిన్‌టిన్ టిన్' సినిమాలు గుర్తుండే ఉంటాయి. 'స్ట్రాంగ్ హార్ట్' 'రిన్‌టిన్‌టిన్' అనే కుక్కలు జర్మనీనుంచి అమెరికా వచ్చి ప్రసిద్ధ సినిమాతారలయ్యాయి. అప్పటినుంచి ప్రజల్లో అల్సేషియను తెగమీద మోజు ఎక్కువయింది. దీనితో మోసకాళ్ళు బయలుదేరి ప్రతిదాన్ని అల్సేషియను అని అమ్మి దాని విలువ తగ్గించేసారు. ఇంగ్లండులో అల్సేషియను క్రూరంగా ఒకర్ని కరచిన సంఘటన కూడా దీని మీద భయం కల్గించింది. ప్రజలు దీన్ని తోడేలుగా భావించసాగారు. 1930 ప్రాంతాలలో ఇది పరిస్థితి. కాని 1940 ప్రాంతాల్లో తిరిగి దీనిమీద మోజు, ప్రజల అభిమానం పుంజుకొంది. రెండవ ప్రపంచ యుద్ధంలో కూడా ఇది బాగా పని చేసింది. ఎన్నో విధాలుగా సహకారి అయింది. కాపలాదారుగా, వార్తాహరిగా ఎంతో పని చేసింది. యుద్ధానంతరం పోలీసుశాఖలో ఎంతో ఉపయోగకారి అయింది. దీనికి ప్రత్యేకంగా శిక్షణ నిస్తున్నారు. గుడ్డివాళ్ళకి సహాయం చెయ్యడం దీని ప్రత్యేకత. నమ్మకానికి సేవాపరాయణత్వానికి అల్సేషియనుకు సాటిలేదు. చెప్పిన విద్యల్ని సులభంగా నేర్చుకొంటుంది. గుర్తుంచుకొంటుంది. అంతేకాక ఇతరుల మోసాలకి సులభంగా లొంగదు. తెలివిగా ప్రవర్తించడంలోనూ, లొంగటం ఎరక్కపోవడంలోనూ దీనికి సాటి లేదు

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భరక్షక

నెప్పులకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి


సౌభాగ్య శొంఠి

68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి పొందిన ఔషధములు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-14

ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్



కొయల్
(గ్యారంటితో)
3 బ్యాండ్, ఆల్ వరల్డ్
పోర్టబుల్ ట్రాన్సిస్టర్.

ట్రాన్సిస్టర్, నెలకు రు. 5/- వంతున చెల్లించి పొందండి. ధర రు. 165. ప్రతి గ్రామము మరియు టౌనుకు పంపవచ్చును

VIRLA AGENCIES (30)
Roop Nagar, Delhi—7.

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టం లేదు. కానీ మా "కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. నెరిసిన తెల్ల వెంట్రుకలు నల్లవిగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-

Western India Co., (S N.)
P. O. Katri Sarai (Gaya)

# నలుపు-తెలుపు

బొంబే ప్రయాణమయింది. మరునాడే బొంబేనుంచి టోక్యో వెడతానని చెప్పింది. మాదేశం గురించి నీ అభిప్రాయం ఏమిటి అని నేను అడగలేదు. అడగటానికి భయపడ్డాను — కాని ఒకందుకు సంతోషించాను— ఆమె ప్రస్తుత భారతదేశ పరిస్థితిని ఈ కొద్ది సంఘటనలవల్లా కొంత వూహించగల్గినా—ఆమె యింతకన్నా ప్రస్తుతం జరుగుతున్న ఘోరాలను చూడలేదు కనకా—చూసి మనసు బాధపడి—తను వూహించిన దేశాన్ని వూహల్లోనే వుంచుకుంటే బాగుండేదే అని వాపోయే అవకాశం రానివ్వలేదు కనుకా సంతోషించాను. అయినా ఆమె బాగా నిరుత్సాహ పడినట్లు తెలుస్తూనే వుంది—

'ఉత్తరం వ్రాస్తావ్‌కదూ—రాబర్ట్‌ని అడిగానని చెప్పు' అన్నాను పాకెట్‌లోని వెండి నటరాజ విగ్రహాన్ని ఆమెకు యిస్తూ—

ఆమె నవ్వుగానవ్వి 'థాంక్యూ' అన్నది.

రైలు కదిలింది. చేయివూపాను— ఆమె చిరునవ్వు ముఖం కనుమరుగయింది.

భారత దేశంమీద ఎంతో గొప్ప అభిప్రాయంతో వచ్చిన ఆమె — యిక్కడ చూసిందేమిటి?—అసలు నిజంగా అంత గొప్పదయిన మనదేశం ఎటు వెడుతోంది——ప్రగతిమార్గానా? — అవంతి పథానా?—ముందుకా? వెనక్కా? మంచి కోసమా? చెడుకోసమా? — ఏమిటో — బాధ కలిగింది. మన దేశంమీదవున్న అంత మంచిఅభిప్రాయాన్నీ పోగొట్టుకోటానికే ఆమె యిక్కడకు వచ్చినట్టుంది—నిట్టూర్చటం తప్ప ఏమీ చేయలేకపోయాను.

తర్వాత నెలరోజులకు ఆమె దగ్గర నుండి వుత్తరం వచ్చింది— వణుకుతున్న చేతులతో కవరు చించాను. ముత్యాల్లాంటి లక్షరాల్లో జోన్ రూపం కనిపించింది—

డియర్ రావ్—

మా టూర్ అంతా పూర్తి చేసుకుని నిన్ననే యిక్కడకు వచ్చాను. నేను నీతో ఎన్నో చెబుదామనుకుని — ముఖాముఖి ఎదురవగానే ఏమీమాట్లాడలేక పోయాను. నువ్వేమీ అనుకోలేదు కదా!

నీ దేశంగురించి నేనొక విధమైన పవిత్రమైన అభిప్రాయంతో మీ దేశం వచ్చాను. అదే అభిప్రాయంతో మీ దేశ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాను. బొంబాయిలోనూ, హైదరాబాద్‌లోనూ, మీ వూళ్లోనూ—కావాలనే అడిగి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. అసలు హైదరాబాద్ రాకముందే, బొంబాయిలోనే ఈనాడు సామాన్య భారతీయుడు ఏ పరిస్థితుల్లో జీవిస్తున్నదీ — ఎంత అసంతృప్తితో గడుపుతున్నదీ గ్రహించాను.

శాంతికీ, సౌభాగ్యానికీ పుట్టినిల్లయిన మీదేశం, ప్రస్తుతం అశాంతితో, అక్రమాలతో, దౌర్జన్యాలతో నిండివుంది. నీతి, నిజాయితీలకు నిలయమైన మీదేశంలో అవినీతి, అన్యాయం స్థానం చేసుకున్నాయి, విశిష్టకళా సంపత్తితో, సంస్కృతితో. చరిత్రలో విలసిల్లిన మీ దేశంలోని ప్రజలు — నేడు కళా విహీనమైన చౌకబారు సరదాలనీ, దురాచారాలనీ, అలవాట్లనీ ప్రోత్సహిస్తున్నారు. పవిత్రతకీ, త్యాగానికీ, అనురాగానికీ, చిహ్నమయిన మీ భారతస్త్రీ—చాల విచారకరమైనస్థితిలో వున్నది. విశిష్ట ధనసంపత్తితో తులతూగిన మీదేశం—నేడు కడుదారిద్ర్యంతో భార్యనే అమ్మకునే భర్తలను కూడా చూసే స్థితిలో వుంది. దేశాన్ని సక్రమంగా పరిపాలించవలసిన నాయకులలోనే, క్రమశిక్షణలేక, పదవి పోరాటం సాగించే దుస్థితిలో వున్నది మీదేశం.

నేను మీదేశ చరిత్ర చదివి వూహించుకున్న దేమిటి? ఏ చుట్టూవున్న వాతావరణాన్ని నేను సరిగ్గా గ్రహించుకోకూడదని— మీ దేశస్థితిని తెలుసుకుని నేను బాధపడకూడదని నువ్వు చాల విధాల ప్రయత్నాలు చేయటం నేను గమనించాను—కాని రావ్—నాకు మీదేశంమీద వున్న సదభిప్రాయం, మర్యాద, ఏమాత్రమూ పోలేదు. పైగా పెరిగినయి కూడా—మీదేశం నాకు అన్ని విధాలా నచ్చింది. చాల బాగానచ్చింది. ఎంతబాగా నచ్చిందీఅంటే—మాదేశంవదిలి కొన్నాళ్ళు మీ దేశంలోనేవుండి మీ కష్టసుఖాలను పంచుకుందామనేంతగా నచ్చింది—ఆశ్చర్యపోతున్నావా?

నీ దేశంగురించి నేనొక విధమైన ... జీవితమన్న తర్వాత కష్టాలూ

సుఖాలూ కలసివుండేవే. అలాగే ప్రకృతి అన్న తర్వాత చీకటీ, వెలుతురూ— నలుపూ — తెలుపూ వుండవలసిందే. అలాగే దేశకాల పరిస్థితులు ఎప్పుడూ ఒకలా వుండవు. ఎన్నో సంవత్సరాలు, ఎన్నో విషయాలలో ప్రగతి పథంలో కాంతులు విరజిమ్మిన మీ దేశం ఈనాడు మళ్లీ చీకటిలోకి పోతున్నది. నువ్వూ— నీలాటి యువకులు — చీకటిలోకి పోతున్నామే అని బాధపడటం, చీకటిలోవున్న మమ్మల్ని యితరులు గేలిచేస్తారే అని భయపడటం కాదు చేయవలసింది. ధైర్యంగా ఆ చీకటిని పారద్రోలి—వెలుగులోకి రావటానికి ప్రయత్నించాలి. నీ వక్కడివల్లా అది కాకపోవచ్చు. కాని నీలాటివాళ్లు కొంతమంది కలిస్తే—మళ్లీ చైతన్యం వస్తే — వెలుగు దానంతట అదే వస్తుంది—ప్రస్తుతం మీ దేశానికి పట్టిన జబ్బుకు ఒకటే మందు — అదే నవ చైతన్యం. ఆమందు యివ్వటానికి అర్హులైన డాక్టర్లు—మీరే—భారత నవ యువకులు. భారతదేశం మీది. ఎందరో ప్రాణాలర్పించి మీ కోసం సంపాదించి పెట్టిన పవిత్రభూమి అది. ఈ నాడు కొందరు దురహంకారులు, పదవీ వ్యామోహులు, అవినీతిపరులు—దేశాన్ని నాశనం చేస్తే రేపు భరించవలసింది మీరు. ఈ నాడు మీదేశం చేస్తున్న అప్పులను రేపు తీర్చవలసింది కూడా ఈ యువకులు మాత్రమే! — ఎందరో మహాత్ములు, శాంతియజ్ఞంలో సాధించిన స్వాతంత్ర్యాన్ని, ఈ నాడు కొందరు స్వార్థపరులు పార్టీల పేరుతో నమిలి మింగేస్తే —రేపు బాధపడవలసింది మీరు — నవ యువకులు —

అంతేకాదు—రామకృష్ణుడూ, వివేకానందుడూ బోధించిన ఆధ్యాత్మిక చింతనను మరచి — విదేశీయులు సైతం మీ ఆధ్యాత్మిక జీవనాన్ని కోరే సమయంలో— ఆ విదేశ ఆచార వ్యవహారాలపై మోజు పడుతున్న మీ ప్రజలలో చైతన్యం రావాలి — నల్ల బజారుల్లో నాట్యమాడే అన్యాయాన్నీ, అవినీతినీ, అక్రమాన్నీ పారద్రోలి, సంఘ విద్రోహక శక్తుల్ని నాశనంచేసే మహాయజ్ఞం ప్రారంభం కావాలి — స్వార్థంలో వివేకావివేకాలను మరచి—డబ్బు చేసుకుంటున్న ప్రజానాయకులలో మార్పు రావాలి—

కాని ఎలా...?— 'ఏ పార్టీ ఆమార్పు తేగలదు ?' అని కాదు ఆలోచించ వలసింది. మీరు...భారతదేశపు నేటి పౌరులు —ముఖ్యంగా నవ యువకులు—ఆ మార్పు తేవాలి—నవయువకుల పార్టీ ఆ మార్పు తేవాలి. కాని ఎలా...? సామాన్య మానవుడి అతి సామాన్య మేధస్సుకి తట్టేది— వయొలెన్స్—ఎగ్రెషన్ — దౌర్జన్యం — హింసాకాండ— కాని 'అదికాదు కార్యాల్ని సాధించేది' అని చెప్పే చరిత్ర మీకు చాలవుంది. అదే సరియైన మార్గం. మీ నవచైతన్య యజ్ఞానికి ప్రాణం అదే— శాంతి—అహింస. మీ దేశప్రజలరక్తంలో రక్త కణాల్లో ఆ పదార్థం వుంది. శాంతి, అహింస మీ సొత్తు. ఇప్పుడు వాటినే వాడి మీ దేశంలో అలుముకున్న చీకటిని పారద్రోలి—వెలుగును తీసుకు రావలసిన బాధ్యత—మీ మీదనే వున్నది.

యింకో విషయం—మీ దేశంలో కష్టపడకుండా ధనసంపాదన చేయాలనే కోరిక చాలమందిలో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఈ విషయంలో మా దేశపద్ధతిని మెచ్చుకుని తీరాలి. ప్రతివాడూ కష్టపడి డబ్బు సంపాదించటానికే ప్రయత్నిస్తారిక్కడ. దానివల్ల అటు దేశమూ సౌభాగ్యవంత మవుతుందనీ, యిటు తామూ హాయిగా బ్రతుకవచ్చనీ మా వాళ్లు అనుకోవటమే దానికి కారణం.

నాది మీ దేశంకాదు. కాని మీ దేశం అంటే నాకు ప్రాణం. అందుకే నా మనసులోని ఆవేదనను—వ్యక్తపరిచాను. నన్నింకోలా భావించుకోవనీ, నా బాధను అర్థం చేసుకుంటావనీ ఆశిస్తున్నాను —

అంతేకాదు— నేను ఈసారి రాబర్ట్‌తో సహా— మీ దేశం వచ్చేటప్పుడు—మీదేశం నవచైతన్యంతో తొణికిసలాడుతూ వుంటుందనీ—నా ప్రియమైన మీ దేశం నేను వూహించిన దానికన్నా ఎన్నోరెట్లు శాంతి సౌఖ్యాలతో అలరారుతూ వుంటుందనీ ఆశిస్తున్నాను—

—నీ జూలీ నెల్సన్.

ఉత్తరం చదవటం పూర్తిచేసి ఆలోచనలలో నుంచి తేరుకునేసరికి — చీకటి పడింది. దృఢ నిశ్చయంతో లేచాను. స్విచ్ నొక్కాను. తెల్లటికాంతులు విరజిమ్ముతూ వెలిగిన లైటు వెలుతురులో— రేడియో బల్లమీదవున్న గాంధిజీ విగ్రహం కనపడింది. ●

